క్లుప్తంగా

అంగన్‌వాడీల వద్ద ఎగరని జెండా



జెండా ఆవిష్కరణ చేయని కొత్తపేట అంగన్‌వాడీ కేంద్రం

కేశంపేట: రాష్ట్ర వ్యాప్తంగా అవతరణ దశాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో మాత్రం జాతీయ జెండాను ఆవిష్కరించలేదు. ఇదే విషయమై షాద్‌నగర్ సీడీపీఓ నాగమణిని సంప్రదించగా.. జెండా ఆవిష్కరణకు ప్రభుత్వం నుంచి ఎలాంటి నిధులు రావడం లేదని, సంవత్సరంలో రెండుసార్లు మాత్రమే జెండా ఆవిష్కరణ చేస్తామని అంగన్‌వాడీ టీచర్లు తెలిపినట్టు అమె వివరించారు. నిధులు లేవనే సాకుతో జెండా ఆవిష్కరణ చేయకపోవడంపై పలు గ్రామాల ప్రజలు విస్మయం వ్యక్తం చేశారు.

నవీన్‌రెడ్డి గెలుపుపై సంబురాలు



బాణసంచా కాల్చి సంబురాలు నిర్వహిస్తున్న నాయకులు

కొందుర్గు: మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీగా నాగర్‌కుంట నవీన్‌రెడ్డి గెలుపొందడంతో బీఆర్‌ఎస్ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. కొందుర్గు, జిల్లేడ్ చౌదరిగూడ మండల కేంద్రాలతో పాటు వివిధ గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ కొందుర్గు, జిల్లేడ్ చౌదరిగూడ మండల కమిటీల అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, సయ్యద్ హఫీజ్, నాయకులు పాల్గొన్నారు.

దేవాలయ భూముల కౌలు వేలం

కేశంపేట: మండల పరిధిలోని నిర్దవెల్లి, పోమాల్‌పల్లి, కొండారెడ్డిపల్లి గ్రామాల పరిధిలో ఉన్న దేవాలయ భూముల కౌలు వేలం నిర్వహిస్తున్నట్టు ఈఓ రామశర్మ తెలిపారు. నిర్దవెల్లి గ్రామంలోని బాలాజీ దేవాలయానికి సంబంధించి 22 ఎకరాల 32 గుంటల భూమిని రెండు సంవత్సరాల కాలపరిమితికి కౌలు వేలంను 5వ తేదీ (బుధవారం), పోమాల్‌పల్లి, కొండారెడ్డిపల్లి గ్రామాల పరిధిలో ఉన్న వేంకటేశ్వరస్వామి దేవాలయానికి చెందిన 8 ఎకరాల 15 గుంటల భూమిని 7వ తేదీ (శుక్రవారం) ఉదయం ఆయా దేవాలయాల ప్రాంగణంలో కౌలు వేలం నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఆసక్తి కలిగిన రైతులు ఆయా గ్రామాల పరిధిలో కౌలు వేలం నిర్వహించే సమయం కంటే ముందు 5వేల డిపాజిట్ చెల్లించాలని ఆయన కోరారు. డిపాజిట్ చెల్లించిన రైతులు మాత్రమే కౌలు వేలంలో పాల్గొనాలని పేర్కొన్నారు.

షాబాద్‌లో భారీ వర్షం



సర్దార్‌నగర్‌లో కురుస్తున్న వర్షం

షాబాద్: షాబాద్ మండల పరిధిలోని సర్దార్‌నగర్, మరియాపూరం, షాబాద్, అంతారం, బోడంపహాడ్, మన్‌మర్రి తదితర గ్రామాల్లో ఆదివారం భారీ వర్షం కురిసింది. సుమారు గంటపాటు ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురవడంతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. దీంతో రైతులు పంటల సాగుకు పొలాలను సిద్ధం చేసుకోనున్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవాలు



కేశంపేట: బోనాల ఊరేగింపు

కేశంపేట: మండల పరిధిలోని వేములనర్వ గ్రామంలో బొడ్రాయి, కోట మైసమ్మ ఆలయాల ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం నిర్వాహకులు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి, బొడ్రాయి (నాభిశిలా)కు ప్రత్యేక అలంకరణ చేశారు. మహిళలు బొడ్రాయికి, అమ్మవారికి బోనాలను తీసుకొచ్చి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.



మొయినాబాద్: దివ్యాంగుల సమాఖ్య వద్ద జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న అధికారులు



చేవెళ్ల: కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..



కొందుర్గు: జెండాకు వందనం చేస్తున్న అధికారులు, నాయకులు

అంబరాన్నంటిన ఆవిర్భావ సంబురం

చేవెళ్ల, షాద్‌నగర్ నియోజకవర్గాల్లోని అన్ని మండలాల్లో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల ప్రతినిధులు వాడవాడలా మువ్వన్నెల జెండాలను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. తెలంగాణ ఉద్యమాన్ని గుర్తుచేసుకొని అమర వీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. పెద్ద ఎత్తున ర్యాలీలు తీసి, తెలంగాణ తల్లి విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎన్నో ఏళ్ల పోరాట ఫలితమే రాష్ట్ర ఆవిర్భావమని, ఇందుకు ఎంతోమంది ఉద్యమకారులు తమ ప్రాణాలను అర్పించారని గుర్తుచేశారు. భవిష్యత్‌లో తెలంగాణ రాష్ట్రం దేశంలో అత్యున్నత స్థానంలో నిలవాలని పలువురు ఆకాంక్షించారు.



కేశంపేట: జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ రవీందర్ యాదవ్



నందిగామ: తహసీల్దార్ కార్యాలయం ఎదుట జెండా ఆవిష్కరణ



కొత్తూరు: జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి



కొందుర్గు: చౌదరిగూడ మండల కేంద్రంలో..



చేవెళ్ల గ్రామ పంచాయతీ వద్ద..



మొయినాబాద్‌రూరల్: జెండా ఆవిష్కరణలో అధికారులు, ప్రజాప్రతినిధులు



మొయినాబాద్‌రూరల్: అజీజ్‌నగర్‌లో..



శంకర్‌పల్లి: మోకిల గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద..



షాబాద్: జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ ఎండీ అన్వర్



చేవెళ్ల: ముడిమ్యాల పీఏసీఎస్ కార్యాలయంలో..



మొయినాబాద్‌లో..



షాబాద్: పోలీస్‌స్టేషన్ వద్ద..

అర్హులైన రైతులందరికీ రుణమాఫీ



సమవేశంలో మాట్లాడుతున్న నాయకులు

కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి భీంభరత్

షాబాద్: అర్హులైన రైతులందరికీ ఆగస్టు 15లోపు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి పామెన భీంభరత్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీని రూ.10లక్షలకు పెంచిందన్నారు. మిగిలిన పథకాలన్నీ త్వరలో అందరికీ అందుతాయన్నారు. ఆగస్టు 15లోపు రూ.2లక్షల రైతు రుణమాఫీ చేస్తామన్నారు. దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లి, ప్రభుత్వ రంగ సంస్థలను విస్తరించి, ఉద్యోగ అవకాశాలు కల్పించి, పేదలను ఆదుకున్నది కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి పీసరి సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పామెన భార్గవ్‌రామ్, చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు పెంటారెడ్డి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు మంగలి చెన్నయ్య, పామెన నర్సింహులు, మహిళా అధ్యక్షురాలు అశ్విని, ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, గుండాల అశోక్, మాజీ సర్పంచ్‌లు తమ్మలి రవీందర్, జనార్దన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, బుచ్చయ్య, నాయకులు సుభాశ్‌రెడ్డి, శ్రీరాంరెడ్డి, కిషోర్, వెంకట్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రఫీ, బాలకృష్ణరెడ్డి, గడ్డం చంద్రయ్య, రాహుల్‌గుప్తా, గౌరీశ్వర్, గౌతమ్, సంతోష్‌రెడ్డి, వెంకటయ్య, శ్రీనివాస్, వేణు, రాములు, లోహిత్ రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా రంగనాథస్వామి కల్యాణం

షాద్‌నగర్: ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని రంగధాముల గ్రామంలో రంగనాయకస్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం వేదపండితులు రంగనాథస్వామి కల్యాణోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఉత్సవాలను తిలకించేందుకు భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె బాబయ్య, జిల్లా అధికార ప్రతినిధి కక్కునూరు వెంకటేశ్‌గుప్తా తదితరులు పాల్గొని దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారందరినీ వేద పండితులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఈఓ శివకుమార్, సంగమేశ్వర్, అంబటి రాజు, రుషిదేవేందర్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, రాజగోపాలచారి, దర్శన్, తుపాకుల రవికుమార్, ఆనంద్, ఆలయ ధర్మకర్తలు పురుషోత్తమచారి, కేశవాచార్యులు, రాజగోపాల్, గోపి తదితరులు పాల్గొన్నారు.



స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు

వైభవంగా మల్లన్న బోనాలు



ఉత్సవాల్లో పాల్గొన్న డీసీసీ మాజీ అధ్యక్షుడు పడాల వెంకటస్వామి, నాయకులు

చేవెళ్ల: మండలంలోని ముడిమ్యాల గ్రామంలో ఆదివారం కురుమ సంఘం ఆధ్వర్యంలో మల్లన్న బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. గ్రామంలోని మహిళలు బోనాల ఊరేగింపుతో ఆలయానికి చేరుకొని స్వామివారికి నైవేద్యం సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో డీసీసీ మాజీ అధ్యక్షుడు పడాల వెంకటస్వామి, పీఏసీఎస్ చైర్మన్ గోనే ప్రతాప్‌రెడ్డి, ఎంపీటీసీ స్వరూప, నాయకులు శ్రీనివాస్, రాములు, ప్రభాకర్, మాధవరెడ్డి, సాయినాథ్, శ్రీశైలం, కరుణాకర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు సీసీకెమెరాలు దోహదం



శ్రీధర్‌రావు, సుధీర్‌మోహన్‌లను సన్మానిస్తున్న నాయకులు, గ్రామస్తులు

షాబాద్: గ్రామాల్లో నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతాయని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చేవెళ్ల స్వామి పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని చందనవెల్లి గ్రామంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మిరంపల్లి శ్రీధర్‌రావు, సుధీర్‌మోహన్ గ్రామ పంచాయతీ కార్యాలయానికి సీసీ కెమెరా, మానిటర్‌లను అందజేశారు. వారిని గ్రామస్తులు శాలువాతో ఘనంగా సన్మానించారు. గ్రామాల్లో దాతల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు రామస్వామి, రాంచందర్‌రావు, రాఘవాచారి, యాదయ్య, గోపాల్, కిష్టయ్య, వెంకటేశ్, నరేశ్, మహేందర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి ఉన్నారు.

మహేందర్‌కు డాక్టరేట్

మొయినాబాద్‌రూరల్: చైతన్య డీమ్డ్ టూబీ యూనివర్సిటీలో హర్షవెల్లి మహేందర్‌కు డాక్టరేట్ లభించింది. మండల పరిధిలోని హిమాయత్‌నగర్ సమీపంలో గల ఆ యూనివర్సిటీలో భౌతిక శాస్త్ర విభాగంలో సింథసిస్ అండ్ క్యారెక్టరైజేషన్ ఆఫ్ పాలిమార్ మెటల్ కాంప్లెక్స్ హైబ్రిడ్ ఫొటో క్యాటలిస్ట్ ఫర్ డిగ్రిటేషన్ ఆఫ్ ఆర్గనిక్ పొల్యూటాన్స్ అనే అంశంపై ప్రొఫెసర్ దోమల సురేశ్ పర్యవేక్షణలో హర్షవెల్లి మహేందర్‌రావు పరిశోధన నిర్వహించారు. ఈ పరిశోధనను పరిశీలించిన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ క్రిష్టఫర్ మహేందర్‌ను అభినందించి డాక్టరేట్ ప్రదానం చేశారు. కార్యక్రమంలో చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి సాత్విక్‌రెడ్డి, రిజిస్ట్రార్ రవీందర్, జగదీశ్వర్, సుందర్ రామ్, రాజు,రాంబాబు పాల్గొన్నారు.



మహేందర్‌కు డాక్టరేట్ ప్రదానం చేస్తున్న వైస్ ఛాన్సలర్ క్రిష్టఫర్, తదితరులు

చీరల పంపిణీ

మీర్‌పేట: రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కార్యవర్గ సభ్యుడు సామిడి గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మీర్‌పేట నందిహిల్స్‌లో పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కిచన్నగారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు పంపిణీ చేశారు. అనంతరం సోనియాగాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు దేప భాస్కర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి సామిడి చరణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆవిర్భావంలో ఉద్యమకారుల పాత్ర కీలకం



పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, తదితరులు

ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి

కొత్తూరు: రాష్ట్ర ఆవిర్భావంలో ఉద్యమకారుల పాత్ర చాలా కీలకమని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆయన ఆదివారం పలువురు నాయకులతో కలిసి పట్టణంలోని పూలే, తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ఆవిర్భావంలో ఉద్యమకారుల పాత్ర చాలా కీలకంగా ఉందన్నారు. ఉద్యమంలో అమరులైన వీరులకు ప్రతి ఒక్కరూ నివాళులర్పించడంతో పాటు వారి కీర్తిని భవిష్యత్ తరాలకు చాటాలన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ తన ప్రాణాలకు తెగించి అన్ని వర్గాలను ఒకే తాటిపైకి తెచ్చి రాష్ట్రాన్ని సాధించినట్లు వివరించారు. రానున్న రోజుల్లో తిరిగి బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. అనంతరం స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు నూతనంగా ఎన్నికై మొదటిసారి కొత్తూరుకు వచ్చిన ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డిని శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో నాయకు లు శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మె సత్యనారాయణ, దేవేందర్‌యాదవ్, శివాచారి, సాగర్, రవి, యాదయ్య, గోపాల్‌గౌడ్, మాదారం నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.